


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 28 బుధవారం సంపుటి : 28 సంచిక : 45

# ప్రోటోకాల్ పాటించలేదని శిలాఫలకం ధ్వంసం




- సర్పంచ్ కి అవమానం
- మండల వైసీపీ లో భగ్గుమన్న విభేదాలు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండల వైసిపి క్యాడర్ లో సమన్వయ లోపం, విభేదాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని సరి చేసుకోవాలని అగ్ని కథనం ప్రచురించింది. గత సర్పంచ్ ఎలక్షన్లు వరకు ఒక ఎత్తు... ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు మరో ఎత్తు. ప్రతి గ్రామంలో ముగ్గురు నాయకులు బాహాటంగా కొట్టుకోకపోయినా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.మరో పులివెందుల గా చెప్పుకుంటున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గం... గత పరిస్థితులకు భిన్నంగా ఉందని... కొత్త ఇన్చార్జి చంద్రశేఖర్ రాకతో కొంత మేరకు వైసిపి క్యాడర్లో జోష్ వచ్చిందని లేకపోతే వైసీపీ నాయకులు మొత్తం రాజకీయాలకు దూరంగా ఉండి వ్యవసాయము చేసుకునే పరిస్థితి ఏర్పడేది అని విశ్లేషకులు అంటున్నారు... విషయాని కొస్తే పెద్దారవీడు మండలంలోని చట్లమిట్ట మరియు రేగుమానుపల్లికి ఉమ్మడి సచివాలయం చట్లమిట్ట లో ఉన్నది.కొత్తగా నిర్మించిన సచివాలయం ప్రారంభోత్సవ శిలాఫలకం లో ఒక్క చట్లమిట్ట సర్పంచ్ పేరు ఉండడంతో వివాదం మొదలైంది.ఉమ్మడి సచివాలయం కాబట్టి రేగుమనిపల్లి సర్పంచ్ పాలగిరి రామాంజనేయరెడ్డి పేరు లేకపోవడంతో కోపోద్రిక్తుడైన ఆయన సచివాలయానికి చేరుకొని సుత్తి తో స్వయంగా శిలాఫలకాన్ని 2లో

# మంగళగిరి లో బిజీబిజీగా జంకె

- పలువురు మంత్రులు, అధికారులతో భేటీ









# డిఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి

- చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి




అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లాలోని పోలీస్ కార్యాలయం,స్టేషన్ల యొక్క స్థితిగతులు,సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా మంగళవారం మార్కాపురం సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ముందుగా సబ్ డివిజన్ చుట్టూ ఉన్న ఆవరణ, పాత బిల్డింగ్ ను పరిశీలించారు. మార్కాపురం డిఎస్పీ, 2లో



RK అగ్ని న్యూస్ The Power Of Truth

28 బుధవారం,ఫిబ్రవరి 2024

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్,మార్కాపురం: సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం సబ్ కలెక్టర్ మార్కాపూర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సమావేశంలో ఏటీఆర్ గురించి చర్చించి సభ్యులు లేవనెత్తిన సమస్యలపై సబ్ కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువుకు సంబంధించిన సమస్యలు ప్రధానంగా లేవనెత్తారు. ఈ సమావేశాన్ని మార్కాపూర్ ఎంపిడిఓ , కమిటీ మెంబర్ సెక్రటరీ తోట చందన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్డబ్ల్యూఓ అరుణ కుమారి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మక్కపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ



అగ్ని న్యూస్,తర్లుపాడు:మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. కందుల రోహిత్ రెడ్డి,ఇంటి ఇంటికి కార్యక్రమం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో ని పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. పార్టీ యూనిట్ బూత్ ఇంచార్జ్లు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## మంగళగిరి లో బిజీబిజీగా జంకె

అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి మంగళవారం మంగళగిరి లో బిజీబిజీగా గడిపారు. తొలుత తన చాంబర్లో విధులు నిర్వహించిన ఆయన అనంతరం ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి ని, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు లను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే డీజీపీ రాజేంద్రనాద్ రెడ్డి ని కలిసి పలు విషయాలు చర్చించారు. చివరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైన్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, మర్యాదపూర్వకంగా ఏపీఐఐసీ రాష్ట్ర కార్యాలయం లో ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిరువురూ పలు అంశాలపై కొద్ది సేపు ముచ్చటించారు.

## ప్రోటోకాల్ పాటించలేదని శిలాఫలకం ధ్వంసం

ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా పాలగిరి రామాంజి రెడ్డి మాట్లాడుతూమండల నాయకులు, అధికారులు కలిసి శిలాఫలకంపై నా పేరు లేకుండా రాజకీయం చేశారు అని,వైసీపీ పార్టీలో ఉంటూ వైసీపీ సర్పంచి కి ఇలా అవమానించడం మండల నాయకులకు, అధికారులకు సిగ్గు ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు.సచివాలయం కన్వీనర్ పేరు ఉన్నప్పుడు రేగుమానుపల్లి సర్పంచ్ పేరు గానీ వార్డ్ మెంబర్లు పేర్లు గానీ లేవు...రెండు గ్రామాల సర్పంచ్ మరియు జిల్లా సర్పంచ్ సంఘ ఉపాధ్యక్షుడు పాలగిరి వెంకట రామాంజి రెడ్డి పేరు లేదు అంటే ఇక్కడ ఎవరి తప్పు ఎవరు దీనికి కారణంమో అర్థం చేసుకోవచ్చని తెలిపారు..పంచాయతీ రాజ్ అధికారులు, మండల ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ల ఇంత దారుణంగా ఉన్నాయి కాబట్టే,ఈ పని పంచాయతీ రాజ్ అధికారులు చేసి ఉంటారని ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు రాజకీయా ఒత్తిళ్లకు, లంచాలకు లొంగి ఇలాంటి తప్పులు మరో పంచాయతీలో చేయకండి ఫస్ట్ ప్రోటో కాల్ పాటించండి అని రామాంజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.మొత్తం మీద సర్పంచ్ వ్యవహారం నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా మారింది.

## డిఎస్పీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి

సీఐలు, ఎస్ఐ లతో సమావేశం నిర్వహించి సబ్ డివిజన్ లోని పోలీస్ సర్కిళ్లు, స్టేషన్లు వివరాలు, భౌగోళిక పరిధులు, ప్రతి పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ముఖ్యమైన కేసుల వివరాలు, సబ్ డివిజన్ పరిధిలో జరిగే ముఖ్యమైన జాతరలు, జిల్లా సరిహద్దు ప్రాంతాల వివరాలు,నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, గత ఎన్నికల తాలూకా నేరాలు, సంఘటనలు తదితర అంశాలపై పోలీస్ స్టేషన్ల వారీగా పోలీస్ అధికారులను ఎస్పీ ఆరా తీసి పలు సూచనలు తెలియజేసారు. గతంలో నమోదు కేసులు, వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతుల గురించి పోలీస్ అధికారులను అడిగారు. పోలీస్ స్టేషన్ ల వారీగా పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో ఛేదించి నిందితులకు తప్పనిసరిగా శిక్షింపడేలా చేయాలని, ఒక నిర్దిష్ట ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రానున్న శివరాత్రి దృష్ట్యా శ్రీశైలం రూట్లో ట్రాఫిక్ క్రమబద్దీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గడిచిన ఎన్నికల అనుభవాలను, జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి ముందస్తు ప్రణాళికలు, చర్యలు అవసరమన్నారు. గ్రామ సందర్శన చెయ్యాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చట్టపరమై చర్యలుండాలని, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు,ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, గ్రామాల్లోని రాజకీయ నాయకులు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యాన్నిపెంపొందించుకుంటూప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలందించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చెయ్యాలని సూచించారు. అనంతరం డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాల సుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, సిఐ వెంకటేశ్వర్లు, కంభం సిఐ రామ కోటయ్య, గిద్దలూరు అర్బన్ సిఐ రోశయ్య, రూరల్ సిఐ దాసరి ప్రసాద్, సబ్ డివిజన్ ఎస్ఐ లు, సిబ్బంది ఉన్నారు.

# కారు ఢీ కొని వ్యక్తి మృతి



అగ్ని న్యూస్, తర్లుపాడు: కారు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తర్లుపాడు మండలం లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని మేకలవారిపల్లి గ్రామానికి చెందిన మేకల నారాయణరెడ్డి తండ్రి వెంకటరెడ్డి, (67) అను అతను గేదెలు మేపుకొని ఇంటికి వెళుతుండగా మేకలవారిపల్లి టోల్ ప్లాజా వద్ద సోమవారం సాయంత్రం 5.15 గంటలకు మార్కాపురం వైపు నుండి ఒంగోలు వైపు వెళుతున్న స్విఫ్ట్ డిజైర్ కార్ డ్రైవర్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి మేకల నారాయణరెడ్డిని ఢీ కొనగా తలకు బలమైన గాయమైంది. చికిత్స నిమిత్తం కందుల ఓబుల్‌రెడ్డి హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతూ మరణించారు. తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించని పాలకులు

- బిజెపి అసెంబ్లీ ఇంఛార్జి కృష్ణారావు



అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రజా పోరు యాత్రలో భాగంగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం మార్కాపురం మున్సిపాలిటీ 14వ బ్లాక్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ వన్ ప్రాంతంలో బిజెపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారి సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చి మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరా మా మొర వినే నాయకులే లేరా మా కాలనీకిమౌలిక వసతులు కల్పిస్తామని 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఒక్క సరైన ప్రజా ప్రతినిధి మాకు న్యాయం చేయలేదని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో కొన్ని వీధులు అడవిని తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ బీసీలకు మార్కాపురం పట్టణ ప్రాంతానికి 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించినప్పటికీ మున్సిపాలిటీ వారు సరైన పద్ధతిలో నిధులను వినియోగించుకోలేక గెలిచిన ప్రజాప్రతినిధులు పదవులను ఎంజాయ్ చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలపై దృష్టి పెట్టే పరిస్థితిలో లేరని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల లక్ష్మి, కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, రాజా,శ్రీకాంత్, పొట్టి సుబ్బారావు, జీవీ రెడ్డి, మురళి, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాగు చేసే పంటలపై శిక్షణ




అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలం లోని పెద్దారవీడు , దేవరాజు గట్టు రైతు భరోసా కేంద్రాల పరిధి లోని రైతు ఉత్పత్తి దారుల సంఘాల రైతులకు వారు సాగు చేసే పంటలపై జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు స్థానిక మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి అధ్యక్షత వహించారు. జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు నుండి వచ్చిన వ్యవసాయ అధికారులు శైలజ వెంకట శేషమ్మ లు వివిధ పంటలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు అయిన విత్తనశుద్ధి , జీవన ఎరువు వాడకం ,పచ్చి రొట్ట ఎరువులు ప్రాముఖ్యత వంటి విషయాలు రైతులకు తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి కే..బుజ్జి బాయి రైతు ఉత్పత్తి దారు సంఘాల ఏర్పాటు, పద్ధతి, ప్రయోజనాలు,ఇతర వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో వున్న వివిధ పథకాలను రైతులతో చర్చించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ రాణి రైతు వారి పంటల వాట్సాప్ గ్రూపులు ద్వారా సాంకేతిక సమాచారాన్ని రైతులకు ఈ విధం గా చేరవేస్తాము అనే విషయాన్ని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీమతి వి వి శేషమ్మ కంది , మినుము, శనగ ,పొగాకు, మిరప సాగు పంటలలో వచ్చే పురుగులు తెగుళ్లు, యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ,పెద్దారవీడు , దేవరాజు గట్టు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఆదిలక్ష్మి, చిన్న, రైతులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ హక్కుల సాధనకై రాజకీయ అవగాహన ఎంతో అవసరం




అగ్ని న్యూస్,మార్కాపురం: కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించాలంటే తమకు అవసరమైనటువంటి రాజకీయ అవగాహనను తెలుసుకోవడం అవసరమని సిఐటియు జిల్లా కార్యదర్శి జీవి కొండారెడ్డి తెలియజేశారు. స్థానిక సిఐటియు ఆఫీసులో పట్టణ అధ్యక్షులు బి సుబ్బారాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తెలుసుకోవడం కోసం కార్మిక వర్గానికి రాజకీయాలు తెలుసుకోవడం అవసరమని వాటిని జయప్రదం చేయడం కోసం మార్చి 17,18 తేదీల్లో జరిగే కార్మిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్మికులపై ఈ మధ్యకాలంలో దాడి పెరిగిందని దానిని తిప్పి కొట్టేందుకు కార్మిక వర్గం చైతన్యం కావాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీలో రావడంలేదని వాటికోసం పోరాటం నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఎం బాల శేషయ్య, ప్రభావతి, లక్ష్మీదేవి ,చైతన్య ,రంగమ్మ, మరియమ్మ, జే నాగరాజు , రాములు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాయవరంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రాయవరం గ్రామంలో కందుల విష్ణుష్ రెడ్డి భవిష్యత్తుకు గ్యారెంటీ(సూపర్ సిక్స్ పథకాలు) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ యువతకు ఉపాధి అవకాశాలు, స్కూళ్లకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ప్రతి ఏటా రైతుకు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి స్త్రీకి నెలకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను వివరించి మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు,బొగ్గు శేఖర్ రెడ్డి, తిరుమల రెడ్డి వెంకట రెడ్డి, నాయకులు గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

### - సబ్ కలెక్టర్ ను కోరిన ఆళ్ళ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలో ఇటీవల జరిగిన అసైన్మెంట్ కమిటీలో 10 లక్షలు డబ్బులు తీసుకుని ప్రభుత్వ భూములను రిటైర్ అయిన ఉద్యోగులకు సైతం పట్టాలు చేశారని మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఫిర్యాదు చేశారు. మంగళవారం త్రిపురాంతకం దేవస్థాన సమీక్ష సమావేశం కోసం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ఈ సమావేశం లో మాజీ ఎంపీపీ ఆళ్ళ ఆంజనేయ రెడ్డి సబ్ కలెక్టర్ కు అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఇంకా వందల సంఖ్యలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యేలా అక్రమార్కుల కుసహకరిస్తున్నారని, బదిలీపై వెళ్లిన తహశీల్దార్ తోపాటు ప్రస్తుతవిఆర్ఓ శివలింగయ్య పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన సబ్ కలెక్టర్ ను కోరారు.




## నేడు ఆసరా 4 వ విడత చెక్కుల పంపిణీ

### - వాలంటీర్లకు వందన కార్యక్రమం

అగ్ని న్యూస్, పొదిలి: నేటి ఉదయం 10 గంటలకు పొదిలి లోని దర్శి రోడ్డు లో గల మంజునాథ ఫంక్షన్ హాలులో గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ఆధ్వర్యంలో పొదిలి మండల పరిధిలోని మహిళా గ్రూప్ సభ్యులకు వైఎస్సార్ ఆసరా 4వ విడత చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పొదిలి మండల పరిధిలోని వాలంటీర్ లకు వందనం, అనంతరం వైసీపీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వై ఎస్ ఆర్ సి పి కార్యాలయం వారు తెలిపారు. పొదిలి మండలం లోని ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ లు, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్ లు, జే సి ఎస్ ఇంచార్జి లు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్ లు, వాలంటీర్ లు, గృహ సారథులు, గ్రూపు మహిళలు,అభిమానులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




## ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజేపి నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణానికి విచ్చేసిన ప్రకాశం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పరమేశ్వర్ రెడ్డి ని మంగళవారం బి జే పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని అనేక విషయాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని, జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకట రమణారావు, గ్రందే సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పైడిమర్రి రామచంద్ర, మండల అధ్యక్షులు సైకం శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జలుకూరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగరి సత్యనారాయణ, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## త్రిపుర గవర్నర్ తో సమావేశమైన సరోజిని

అగ్ని న్యూస్, మార్కాపురం: బీజేపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీనియర్ నాయకులు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో నెలకొన్న పరిస్థితులపై వారిరువురు చర్చించుకున్నారు. ఇంద్రసేనారెడ్డి ని, దుశ్శాలువాతో, మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి చిత్రపటం అందచేసి ఘనంగా సత్కరించారు.

## తిమ్మాపురం లో పూజలు నిర్వహించిన కృష్ణ మోహన్ రెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని తిమ్మాపురం గ్రామం లోని ఆంజనేయ స్వామిని గిద్దలూరు ఇంచార్జ్, మార్కాపురం ఎమ్మెల్యే కె.పి నాగార్జునరెడ్డి సోదరులు కె.పి కృష్ణమోహన్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట గిద్దలూరు నాయకులు కోట నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి,పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు

## చెన్నకేశవుని దర్శించుకున్న ఎస్పీ పరమేశ్వర రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం:జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి మంగళవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఎస్పీ పరమేశ్వర రెడ్డి ని సాధారంగా స్వాగతించారు. అర్చక స్వాములు శ్రీపతి అప్పనాచార్యులు వేదాశీస్సులు అందచేశారు.



# రామావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన మువ్వగోపాలుడు

అగ్ని న్యూస్,తర్లుపాడు: తర్లుపాడు లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వేణుగోపాలుడు హనుమంత వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు.కార్యనిర్వహణాధికారిఈదుల చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు పర్యవేక్షణలో శ్రీవేణుగోపాల స్వామిబ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం హనుమంత వాహనం ఉభయ దాతలు కశెట్టి జగన్ బాబు వారి చే అర్చకులు కారంపూడి రమణచార్యులు, ఆగమనాచార్యులు భార్గవాచార్యులు , కారంపూడి సాయి మోహన్ చే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికీ విశేష అలంకరణ కూనపులి రమణ శర్మ అలంకరించారు. అనంతరం తర్లుపాడు మాడ విధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు స్వామివారికి కాయాకర్పూరాలతో బ్రాహ్మరథం పట్టారు. ఉభయదాతలు కశెట్టి జగన్ బాబు వారి చే వినోద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ రకాల వాహన ఉభయ దాతలు, భక్తులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## టీడీపీ లో చేరిన వైసీపీ కుటుంబాలు



అగ్ని న్యూస్,దోర్నాల: మండల కేంద్రం దోర్నాలలో 20 వైసీపీ కుటుంబాలు వైసీపీ నుండి యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా వారిని ఎరిక్షన్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దోర్నాల టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కేతి మురళి, షేక్ మాబు,రావికింది సుబ్బరత్నం.లాయర్ కాశయ్య. షేక్ మంజూరు,దొడ్డ శేషాద్రి, కర్రేవుల రాజేంద్ర,ఈదర మల్లయ్య,షేక్ .ఖాదర్ బాషా,షేక్ మౌలాలి,షేక్ రఫీ, షేక్ భాష,షేక్ ఇస్మాయిల్,చంటి,మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పెద్దారవీడు వైద్య సిబ్బంది సేవలు





## - శభాష్ అంటున్న మండల ప్రజలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు:మండలంలోని పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకం ఏర్పరుస్తున్నారు.మంగళవారం పెద్దారవీడు గ్రామంలోని చెంచుగూడెం నందు "వెక్టార్ కంట్రోల్ హైజిన్ " కార్యక్రమం ను వైద్యాధికారి డాక్టర్ రవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు కాలువల్లో నీరు ఎప్పటికప్పుడు పారే విధంగా చూసుకోవాలని పాత టైర్లు,కొబ్బరి బొండాలను తగలబెట్టాలని లేనిచో వాటిలో నీరు నిలవండి దోమల ఉత్పత్తికి కారణం అవుతుందని తెలియజేసినారు.ఈ సందర్భంగా చెంచుగూడెం లోని ప్రభుత్వ పాఠశాల ని పర్యవేక్షించి పిల్లలకు అవసరమైన మందులు మరియు సిరప్ లు అందించినారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్,మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సుభాని, ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి, ఆశ కార్యకర్త మేరీ, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## అట్టహాసంగా జనం కోసం జనార్ధన్

అగ్ని న్యూస్, ఒంగోలు: జనం కోసం జనార్ధన్ కార్యక్రమం మంగళవారం ఒంగోలు పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు.బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ లోని ఎన్టీఆర్ కాలనీ, బలరాం కాలనీ, భరత్ కాలనీ నందు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు .డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అవలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.ఈ కార్యక్రమం లో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్,షైక్ కపిల్ బాషా,3వ డివిజన్ అధ్యక్షులు పటాన్ ముహమ్మద్ ఖాన్, డొక్కా శ్రీను, కొక్కిలగడ్డ సముద్రాలు,కోమటినేని పద్మావతి, షైక్ అభిషేక్,షైక్ కరీ ముల్లా, కొక్కిలగడ్డ లక్ష్మి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తగ్గిన రైళ్ల ఛార్జీలు

అగ్ని న్యూస్, విజయవాడ: భారతీయ రైల్వే శాఖ ప్రయాణికులకు ఊరటనిచ్చింది. కొన్ని రకాల రైళ్లలో పాత ప్రయాణ ఛార్జీలను పునరుద్ధరించింది. రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వంఊరటనిచ్చింది. ఎక్స్ప్రెస్ స్పెషల్గా మార్చిన ప్యాసింజర్ రైళ్లలోని సెకండ్ క్లాస్ ఆర్డినరీ ఛార్జీలను ఫిబ్రవరి 27 నుంచి పునరుద్ధరించింది. కొవిడ్ లాక్డౌన్ తర్వాత రైల్వే మెల్లగా ప్యాసింజర్ ట్రైన్ల పేర్లను మార్చడం మొదలుపెట్టింది. వాటి కొత్త పేర్ల ఆధారంగా ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ఆర్డినరీ ఛార్జీలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. దీంతో కనీస టికెట్ ఎక్స్ప్రెస్ రైళ్లకు వసూలు చేస్తుండటంతో ఆర్డినరీ ఛార్జీలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. దీంతో కనీస టికెట్ఎక్స్ప్రెస్రైళ్లకు సమానంగా ధర రూ.10 నుంచి రూ.30కు చేరడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సోమవారం రైల్వే బోర్డు రివ్యూ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణయం తీసుకొంది.తాజాగా సెకండ్ క్లాస్, ఆర్డినరీ రైళ్ల కనీస టికెట్ ధరను పాత రేట్లు లానే వసూలు చేయాలని ది చీఫ్ బుకింగ్రిజర్వేషన్ అధికారులకు మంగళవారం తెల్లవారుజామున సమాచారం అందింది. మెయిన్లైన్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (ఎంఈఎంయూ)లో ఆర్డినరీ క్లాస్ టికెట్ ధరలు 50శాతం వరకు తగ్గాయి. సాధారణంగా ఈ రైలు నంబర్లు సున్నాతో మొదలవుతుంటాయి. అన్ రిజర్వుడ్ ట్రాకింగ్ సిస్టమ్లోను వీటి ధరలు అప్డేట్ చేశారు. గతంలో ప్యాసింజర్ రైళ్లుగా సేవలందించి ఆ తర్వాత ఎక్స్ప్రెస్ స్పెషల్గా మారిన అన్నింటికీ ఈ మార్పు వర్తిస్తుంది.జూన్ 2022లో నైరుతీ రైల్వే మొత్తం 8 ప్యాసింజర్ స్పెషల్స్ను అన్ రిజర్వ్డ్ ఎక్స్ప్రెస్లుగా మార్చింది. 2021 ఏప్రిల్లో ఇదే మొత్తం 20 రైళ్లను ఎక్స్ప్రెస్లుగా చేర్చింది. 200 కిలోమీటర్ల దూరానికి మించి ప్యాసింజర్ రైళ్లను నడపకూడదని నిర్ణయించింది. 2020లో మొత్తం 502 ప్యాసింజర్ రైళ్లను మార్చాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)